## దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్


కలెక్టర్ భారతి హోలీకేరీ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరిచుకని రంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ భారతి హోలీకేరీ విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా విజయదశమి వేడుకలు ఇంటిల్లిపాది ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 22 : యువత క్రీడలపై దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి తనయుడు దివంగత విక్రంరెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగురవేద్దాం


నియామాక పత్రాలను అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 22 : అందరూ కలిసికట్టుగా పనిచేసి కల్వకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేద్దామని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీని గ్రామాధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని తెలిపారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి జైపాల్‌యాదవ్ విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, పార్టీ ఉపాధ్యక్షుడు మోతీలాల్, నాయకులు దుర్గాజీ, శివ, వెంకటేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

# మరింత అభివృద్ధి కోసం గెలిపించండి

- చెప్పినవి చేశాం.. చేయబోయేవి చెప్తున్నాం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే..
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 22: కీలకమైన సమయంలో కార్యకర్తలు మరింత కష్టపడాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం పెద్దఅంబర్‌పేటలోని తార కన్వెన్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పాశం దామోదర్ అధ్యక్షతన పార్టీ బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల వేళ కార్యకర్తలు కష్టపడాలని, వారికి అన్నివేళలా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. పెద్దఅంబర్‌పేటను మున్సిపాలిటీగా చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోరాటాల గడ్డ అని, తాను ఎమ్మెల్యేగా గెలిచేనాటికి ఎన్నో పంచాదులు, కొట్లాటలు జరిగేవని గుర్తుచేశారు. కానీ, తాను ఐదారేండ్లలో వాటన్నింటిని కంట్రోల్ చేశానని, ప్రశాంత వాతావరణం సృష్టించానని పేర్కొన్నారు. ఆపై ప్రగతిని పరుగులు పెట్టించానని తెలిపారు. రూ.2,931 కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. వేల మందికి ఉపాధి కల్పించేలా భారీ కంపెనీలను ఇక్కడకు తీసుకొచ్చానని చెప్పారు.

### మాటలతో మభ్యపెట్టే వారితే జాగ్రత్త..

రాత్రిపూట దొంగతనాలు కాదు, పగటి పూటే మాయ మాటలతో మభ్యపెట్టే దుర్మార్గులు వస్తున్నారని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. వారి మాయలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. ఇల్లు కట్టినా, వెంచర్ చేసినా, మరే నిర్మాణం జరిగినా వాలిపోయి, పర్సంటేజీలు వసూలు చేసేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కొన్ని సమయాల్లో ఒత్తిడితో ఎవరి మనసైనా నొప్పిస్తే క్షమించాలని అన్నారు. ఎన్నికల వేళ వెంట నడిచిన వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, పనిచేసే వారికే తొలి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టంచేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జక్కా రాంరెడ్డి, కళ్లెం ప్రభాకర్‌రెడ్డి, ఈదమ్మల బలరాం, అనంతుల వెంకటేశ్వర్‌రెడ్డి, కంచర్ల సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు హరిశంకర్, పరశురాంనాయక్, కోటేశ్వర్‌రావు, నాయకులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, జోర్క రాము, సత్తార్, గౌని భాస్కర్, గోవర్ధనం ప్రవీణ్‌కుమార్, ఇబ్రహీం, గోపాల్‌గౌడ్, సుమన్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, పాశం పవన్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో గుబులు

మంచాల : బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీలకు గుబులు మొదలైందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. ఆదివారం బోడకొండ, లింగంపల్లి, లోయపల్లి, తాళ్లపల్లి గూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎంత ప్రచారం నిర్వహించినా ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బహదూర్, పుల్లారెడ్డి, బద్రినాథ్ గుప్తా, ప్రభాకర్, పల్నాటి బాల్‌రాజ్, మహేందర్, భిక్షపతి, చిందం జంగయ్య, రాంరెడ్డి, వీరేషం పాల్గొన్నారు.


మంచాల : నోములలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మ్యానిఫెస్టో కరప్రతాలతో నాయకులు

## కాంగ్రెస్ ఓటేస్తే మూడు గంటల కరెంటే : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


కడ్తాల్ : ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్ : మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్‌కి ఓటేస్తే మూడు గంటలు కరెంట్ కావడం ఖాయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిలన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని జడ్పీటీసీ దశరథ్‌నాయక్, స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేశారని తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందనుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంక్ అయ్యిందని తెలిపారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పాలకులు ప్రజలకు చేసిందే మీలేదని, వారు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, కార్యకర్తలను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఓటు అడగాలని సూచించారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతు బంధు సమితి మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, నర్సింహ, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, హరిచంద్‌నాయక్, యాదయ్య, సులోచన, లోకేశ్‌నాయక్, కృష్ణయ్యయాదవ్, భారతమ్మ, ఎంపీటీసీలు లచ్చీరాంనాయక్, గోపాల్, ప్రియ, మంజుల, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, వినోద్, ఎల్లాగౌడ్, శ్రీనునాయక్, నాయకులు గంప శ్రీను, లాయక్‌అలీ, నరేందర్‌రెడ్డి, నర్సింహ, భిక్షపతి, గణేశ్‌గౌడ్, అశోక్, రామచంద్రయ్య, రంగయ్య, రాజు, సాయిలు, రమేశ్‌నాయక్, పంతూనాయక్, రాములు, సేవ్యానాయక్, పాండు, మహేశ్, ఇర్షాద్, అంజి, నరేశ్ పాల్గొన్నారు.


తులేకలాన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గరాములు తదితరులు

### భారీ మెజార్టీతో గెలిపించాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో నేడు ఎంతోమంది పేదలు సంతోషంగా ఉన్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అన్నారు. మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గరాములు మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.